

జీవించేందుకే మనిషి తినాలి

సమాజ సంక్షేమానికి జీవించాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం ✍

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :

janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690



సంపుటి : 4 | సంచిక : 280 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 24-04-2025 | పేజీలు : 6


### దేశ సమగ్రత, భద్రత విషయంలో

# ప్రజలంతా ఏకతాటిపైకి రావాలి

- ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ ప్రగతిని ఎవరూ అడ్డుకోలేరు
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి చంద్రమౌళి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన సీఎం
- మృతులు చంద్రమౌళి, మధుసూధన్ కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటన

**విశాఖపట్నం, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడితో దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, దేశ సమగ్రత–భద్రత విషయంలో ఏకతాటిపైకి రావాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకెళు తున్న భారతదేశాన్ని చూసి ఓర్వలేక ఇలాంటి దాడులు చేస్తున్నారని అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి జె.ఎస్. చంద్రమౌళి భౌతికకాయాన్ని విశాఖపట్నం వెళ్లి సందర్శించిన ఏపీ సీఎం చంద్రబాబు... నివాళులర్పించారు. చంద్రమౌళి మృతదేహంపై జాతీయ జెండా కప్పారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

**ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి :**

జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగింది. విహారయాత్రకు వెళ్లిన వారిపై విచక్షణారహితంగా దాడులు జరిపారు. మన రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ ఎస్‌బిఐ ఉద్యోగి చంద్రమౌళి, ఐటీ



ఉద్యోగి మధుసూధన్ టెర్రరిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఇద్దరు వ్యక్తులు వచ్చి ఒక్కసారిగా కాల్పులతో విరుచుకుపడ్డారని ప్రత్యక్షసాక్షి శశిధర్ చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం.

**అభివృద్ధిని చూసి ఓర్వలేక దాడులు :**

ప్రధాని మోదీ నాయకత్వంలో మన దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. నాలుగేళ్లుగా జమ్మూకాశ్మీర్‌లో కేంద్రం తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఉపాధి, అభివృద్ధికి నాంది పలకడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు. ఈ సమయంలో ఉగ్రదాడి బాధాకరం. టెర్రరిస్టులు భారత్‌ను ఏం చేయలేరు. మన దేశంలో సుస్థిర ప్రభుత్వం ఉంది. సమర్థవంతమైన నాయకత్వం ఉంది. ఇలాంటి చిన్న చిన్న సంఘటనలతో ఏదో చేద్దామనుకోవడం వారి అవివేకం. అమెరికా వైస్ ప్రెసిడెంట్ మన దేశానికి రావడం, మన ప్రధాని విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో దాడి వెనుక కుట్ర కోణం ఉండే ఉంటుంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు దేశమంతా సమైక్యంగా నిలబడాలి. ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రం చేసే ప్రతి కార్యక్రమానికి సంఘీభావం తెలపాలి.

**దేశ భద్రతను దెబ్బతీయాలని చూస్తే వారి ఆటలు సాగవు :**

దేశ సమగ్రత, భద్రతను దెబ్బతీయాలని చూసే వారి ఆటలు సాగవు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. జమ్మూ ఉగ్రదాడి నేపథ్యంలో విశాలమైన తీరప్రాంతం ఉన్న మన రాష్ట్ర భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. పోలీస్ వ్యవస్థను సమర్థవంతంగా నడిపిస్తాం. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ముందుకువెళ్తాం. మేధావులు, ప్రజలు, వివిధ వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలి. క్లిష్ట సమయంలో కేంద్రానికి పూర్తిగా సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

# నేడు పిఠాపురానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాక



- పిఠాపురంలో రచ్చబండ
- ప్రజలతో ముఖాముఖి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పిఠాపురం, ఏప్రిల్ 23 (జనస్వరం) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటన అధికారికంగా ఖరారైంది. పిఠాపురం నియోజకవర్గంలో జరిగే పర్యటనలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతోపాటు శంకుస్థాపనలు చేయనున్నారు. వంద పడకల ఆస్పత్రి పనులు ప్రారంభించనున్నారు. రచ్చబండలో ప్రజలతో ముఖాముఖి మాట్లాడతారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయంనుంచి ఈనెల 25న ఉదయం 9.20 గంటలకు పిఠాపురం పాతబస్టాండు వద్దగల ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడినుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చేరుకు ని అక్కడ ఉదయం 9.30గంటల నుంచి 10.15 గంటల వరకూ నిర్వహించే రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడినుంచి మధ్యాహ్నం 11గంటలకు కొత్తపల్లి చేరుకుని అక్కడ టీటీడీ కల్యాణ మండపం నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహిస్తారు. అక్కడినుంచే గొల్లప్రోలు, చేబ్రోలు సీతారామస్వామి దేవస్థానాల్లోని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు పిఠాపురం రథాలపేట అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు చేరుకుని అక్కడ జరిగే టైలరింగ్ ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభిస్తారు. అనంతరం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో యాంత్రీకరణ పథకం ద్వారా పరికరాలు, రైతులకు టార్పాలిన్లు అందజేస్తారు. మధ్యాహ్నం 12.35గంటలకు పిఠాపురం ప్రభుత్వాస్పత్రికి చేరుకుని 100 పడకల ఆస్పత్రి అప్‌గ్రేడేషన్ పనులకు శంకుస్థాపన చేసి అక్కడనుంచే సీసీ రోడ్లను ప్రారంభిస్తారు. అనంతరం 1.15గంటలకు తిరిగి హెలికాప్టర్‌లో మంగళగిరి వెళ్తారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. పవన్ పర్యటించే ప్రాంతాల్లో ఎస్పీ బిందు మాధవ్, జేసీ రాహుల్‌మీనా, జనసేన పిఠాపురం ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావులతో కలిసి బుధవారం ఆయన పరిశీలన జరిపారు. హెలిప్యాడ్, పిఠాపురం ప్రభుత్వాస్పత్రి, రచ్చబండ నిర్వహించే ప్రాంతాలను పరిశీలించారు. ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా, డివిజన్‌స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సూచనలు ఇచ్చారు. ఆయన వెంట కాకినాడ ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్, అడిషనల్ ఎస్పీ భాస్కరరావు, డీఆర్‌వో వెంకట్రావు, పాడా ప్రాజెక్టు అధికారి చైత్రవర్షిణి ఉన్నారు.


# పహల్గాం ఉగ్రదాడి.. తీవ్రంగా కలచివేస్తోంది

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**మంగళగిరి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఈ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ జనసేన పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడురోజులు సంతాప దినాలు పాటించనున్నట్లు తెలిపారు. "పహల్గాంలో జరిగిన దారుణమైన దాడి తీవ్రంగా కలచివేస్తోంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుంది. మా పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో దృఢంగా ఉందాం. మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది. ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా చూడాలి. మన సాయుధ దళాలపై నాకు పూర్తి నమ్మకం ఉంది. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం.. కలిసి కట్టుగా ఉందాం" అని పవన్ పోస్ట్ చేశారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను అవనతం చేశారు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 24 ఏప్రిల్ 2025,

తిథి : శుద్ధ ఏకాదశి (మ.02:37వ.కు),

నక్షత్రం : శతభిషం (మ.03:58వ.కు)

బ్రహ్మ ముహూర్తం : తె.04:15ల తె.05:02

రాహుకాలం : మ.01:40ల మ.03:14,

యమగండం : ఉ.05:50ల ఉ.07:24,

వర్జ్యకాలం : సా.04:49ల రా.06:29,

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 24 ఏప్రిల్ 2025,

ఫజర్ : తెల్లవారుజామున గం. 04:47

సూర్యోదయం : ఉదయం గం. 06:00

జొహర్ : మధ్యాహ్నం గం. 12:18

అసర్ : సాయంత్రం గం. 03:27

మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:36

ఇష : రాత్రి గం. 07:50





జన స్వరం

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను.. అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్


ఫోన్ నెం : 7013030690

మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# ఇంత విష ప్రచారం అవసరమా నాయనా..?

### ఇకనైనా మారండి..!

ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అప్పటి వరకూ రాష్ట్రాన్ని ఉక్కిరిబిక్కిరి చేసిన జగన్ సర్కార్‌ను ప్రజలు ఇంటికి పంపి ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఘోర అవమానం పొందిన వైసీపీ మళ్లీ ఇప్పుడు రాష్ట్రంపై విషం చిమ్ముతుందనే అభిప్రాయం జనాల్లో ఏర్పడుతుంది. ఓటమిని అంగీకరించి తప్పు తెలుసుకుంటారని అంతా భావించినా తీరులో మాత్రం ఎలాంటి మార్పు రావడంలేదు. పైకి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని చెబుతూనే మళ్లీ దుష్ప్రచారం మొదలుపెట్టారనే ప్రచారం ఊపందుకుంది. ఎందుకంటే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తోంది. సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, పలువురు మంత్రులు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కాళ్లకు బలపాలు కట్టుకుని మరీ పని చేస్తున్నారు. ఇప్పటికే విదేశాలకు వెళ్లి పలు కంపెనీలను కలిసి పెట్టుబడులకు ఆహ్వానించారు. దీంతో పలు కంపెనీలు రాష్ట్రానికి వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నాయి. కొన్ని కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. దీంతో ఆయా కంపనీలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. కంపెనీల ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తోంది. ముఖ్యంగా పరిశ్రమలు, ఐటీ సంస్థలను తిరిగి రాష్ట్రానికి రప్పించేలా ప్రోత్సాహకాలు, రాయితీలు ప్రకటిస్తోంది. అయితే ఐటీ నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. విశాఖ రాజధాని అంటూ గత ప్రభుత్వం ఆడిన నాటాలను కళ్లకు కట్టినట్లు ప్రజలకు చూపిస్తూనే.. తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో నిరూపించుకుంటోంది. ఇందులో భాగంగా టీసీఎస్, గూగుల్ వంటి సంస్థలను ఆహ్వానించింది. కాపుల ఉప్పాడలో డేటా సెంటర్ ఏర్పాటు కోసం ఎకరానికి రూ.50 లక్షల చొప్పున 56.36 ఎకరాలు, మధురవాడలోని హిల్ నెం.3లో ఐటీ క్యాంపస్ కోసం ఎకరానికి రూ.కోటి చొప్పున 3.5 ఎకరాలు ప్రభుత్వం కేటాయించింది. ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి ఉద్యోగాల సృష్టికి 2 సంవత్సరాల గడువు కూడా ఇచ్చింది. దీంతో వైసీపీ నాయకులు రగిలిపోతున్నారు. గతంలో




విశాఖకు ఒక్క కంపెనీని కూడా తీసుకురాకుండా రాజధాని పేరుతో రుషి కొండ బీచ్‌కు గుండు కొట్టి మరీ ప్రజలను ఎలా మభ్య పెట్టారో అందిరికీ తెలిసిందే. అయితే కూటమి ప్రభుత్వం వచ్చి విశాఖను అభివృద్ధి చేస్తుంటే చూడలేకపోతున్నారు. ఎలాగైనా సరే విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్కో నాయకుడు ఇష్టమొచ్చినట్టు అబద్ధాలు చెబుతున్నారు. ప్రజలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తున్నారు. అప్పట్లో పరిశ్రమలను వెళ్లగొట్టి.. ఇప్పుడు మళ్లీ తిరిగి వస్తుండటంతో అక్కసు కక్కుతున్నారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఏపీ రాజధాని, విశాఖ అభివృద్ధి, ముమ్మరంగా పోలవరం ప్రాజెక్టు పనులు, సీమ ప్రజలకోసం బనకచర్ల ప్రాజెక్టు, ఆర్థిక సమస్యలున్నా నిధులు రాబట్టడం వంటివి కూటమి ప్రభుత్వం చేస్తుంటే వైసీపీ నేతలు చూడలేకపోతున్నారు. కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు. ప్రతినిత్యం కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారు. పథకాలు

## ఎడిటోరియల్

ఇవ్వలేకపోతున్నారంటూ దుమ్మెత్తిపోస్తున్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న పథకాలపైనా విమర్శలు కురిపిస్తున్నారు. గత ఎన్నికల్లో ప్రజలు11 సీట్లు ఇచ్చారన్న విషయం మర్చిపోయి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించామనే సోయకూడా లేకుండా, సమయం, సందర్భంగా లేకుండా ప్రభుత్వంపై విషం చిమ్మడమే పార్టీ కార్యక్రమంగా పెట్టుకున్నారని కూటమి నాయకులు అంటున్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌కు పలు ప్రశ్నలు సంధిస్తున్నారు. "పెట్టుబడులు వద్దా? కంపెనీలు వద్దా ? ఉద్యోగాలు ఇవ్వొద్దా! అసలు రాష్ట్రమే బాగుపడొద్దా?! ఇదేనా వైసీపీ నేతలకు కావాల్సింది!? గతంలో ఐటీని చావు దెబ్బ కొట్టి.. ఇప్పుడు తాము కూడా అదే చేయాలా అనే విమర్శలు చేస్తున్నారు. రాష్ట్ర యువతకు, ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలకు భూములు ఇస్తే ఎందుకు ఓర్చుకోలేకపోతున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా వైసీపీ తన పంథాను మార్చుకోవాలని సూచిస్తున్నారు. రాష్ట్రంలో వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరుపైనా అటు సోషల్ మీడియాలోనూ నెటిజన్ల నుంచి వ్యతిరేక వినిపిస్తోంది. ఇప్పటికైనా వైఎస్ జగన్ తన తీరు మార్చుకుని.. తన పార్టీ నాయకులను సరైన రాజకీయాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గతం మాదిరి రాష్ట్రాన్ని నాశనం చేయాలని చూస్తే ఈసారి ఆ 11 కూడా కష్టమేనని అంటున్నారు. చూడాలి మరి.

జమ్ము సాయి కల్యాణ్,
పొలిటికల్ అనలిస్టు,
మేనేజింగ్ డైరెక్టర్,
జనస్వరం మీడియా.



## పోలవరం నియోజకవర్గంలో కొత్త అంబులెన్స్ ప్రారంభం

- ఆదివాసీ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణకు చర్యలు
- మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ కార్యక్రమం



**ఏలూరు, ఏప్రిల్ 23 (జనస్వరం) :** ఆదివాసీ ప్రాంతాల్లో ప్రజలకు వేగవంతమైన ఆరోగ్య సేవలు అందించాలనే దృష్టితో, ఏలూరు జిల్లా ఐటీడీఏ – కేఆర్ పురంలో కొత్త అంబులెన్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ అంబులెన్స్‌ను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం మంత్రి పోలవరం నియోజకవర్గ పర్యటనలో భాగంగా జరిగింది. ఐటీడీఏ పీఓ రాములు నాయక్, డీఎంహెచ్‌ఓ డా.సురేష్ ఆధ్వర్యంలో ఈ కొత్త అంబులెన్స్‌ను ఆరోగ్య సేవల కోసం ప్రత్యేకంగా కొనుగోలు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బురగం శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా కార్యదర్శి గెడ్డమనుగు రవి కుమార్, గోపాలాపురం జనసేన ఇంచార్జ్ సువర్ణ రాజు, చింతలపూడి జనసేన ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య, పోలవరం నియోజకవర్గానికి చెందిన 7 మండలాల జనసేన, తెలుగుదేశం, బీజేపీ మండల అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, "ఆదివాసీ ప్రాంతాల్లో అత్యవసర వైద్యం అందుబాటులోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ కృషిని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య సేవల విస్తరణకు కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు.

## జమ్ము కాశ్మీర్ ఉగ్రదాడిపై జనసేన సంతాప దినాలు

- అనంతపురంలో పతాక అవనతం కార్యక్రమం
- పాల్గొన్న అనంతపురం జిల్లా జనసేన నేతలు



**అనంతపురం, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్ము కాశ్మీర్‌లోని బైసారన్ వద్ద ఉగ్రవాదులు పర్యాటకులపై విరుచుకుపడి 28 మందిని పొట్టన పెట్టుకున్న అమానుష ఘటనపై జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తోంది. ఈ చర్యల్లో భాగంగా బుధవారం అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని అవనతం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామిరెడ్డి, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, అవుకు విజయకుమార్, నగర ఉపాధ్యక్షుడు జక్కి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హిమామ్ హుస్సేన్, నగర కార్యదర్శులు విశ్వనాథ్, కుమ్మర మురళి, సంపత్, నగర సహాయ కార్యదర్శి మంగళ కృష్ణ, కార్యక్రమాల కమిటీ సభ్యుడు సంతోష్, వీరమహిళ మంజుల, పార్టీ నాయకులు ప్రసాద్, హరి, వంశీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశంలో మానవత్వాన్ని తలకిందలు చేసే ఇటువంటి ఉగ్రదాడులను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయక పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న ఈ దాడి పట్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఉద్వేగానికి గురవుతున్నారన్నారు.

## జమ్ము కాశ్మీర్ ఉగ్రవాద దాడిని ఖండించిన జనసేన


- మూడు రోజుల పాటు సంతాప దినాలు
- పార్టీ పతాకాన్ని అవనతం చేసిన నేతలు



**మంగళగిరి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్ము కాశ్మీర్‌లోని బైసారన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది. ఈ దాడిలో 28 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ జనసేన పార్టీ మూడు రోజుల పాటు సంతాప దినాలుగా పాటించనున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా బుధవారం మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో పార్టీ పతాకాన్ని అవనతం చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరి ప్రసాద్, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఏపీఎంఎస్ఐడిసి ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, బేతపూడి విజయశేఖర్, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతిరావు, పార్టీ నేతలు గంజి చిరంజీవి, జె. రాజారెడ్డి, తిరుమలశెట్టి కొండలరావు, దాసరి శివ నాగేంద్రం, చిట్టెం అవినాష్, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, ఎంటీఎంసీ ప్రధాన కార్యదర్శి బాణాల నాగేశ్వరావు, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి లాల్ చంద్, చిన్నకాకాని గ్రామ అధ్యక్షులు లింగనేని శ్రీనివాసరావు, నాయకులు జొన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ ఉగ్రవాద దాడులను తీవ్రంగా ఖండిస్తూ, దేశంలో శాంతి భద్రతల పరిరక్షణకు కేంద్రం మరింత పటిష్ఠ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

## పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సంతాప దినాలు

- జనసేన పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుతో ఏలూరు జనసేన పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండా అవనతం
- ఉగ్రవాద దాడిలో మరణించిన మృతులకు నివాళులర్పించిన రెడ్డి అప్పల నాయుడు



**ఏలూరు, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్ము, కాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు వదిలిన 28 మంది అమాయక హిందువులకు అశృనివాళులర్పిస్తూ బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారని తెలిపారు. బుధవారం ఉదయం అన్ని పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండాను అవనతం చేస్తూ సగం వరకూ దించి ఉంచాలని స్పష్టం చేశారు.. జనసేన పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఏలూరు పార్టీ కార్యాలయంలో సగం జెండాను దించి అవనతం చేశామన్నారు. అలాగే శుక్రవారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా మానవ హారాలు నిర్వహించి ఉగ్రవాద దాడిని ఖండించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రతిభ చూపిన హంసిక



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 23 (జనస్వరం) :** హంసిక 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణురాలైంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఎంతగానో ఆటంకం కలిగించినా, ఆమె పట్టుదల, కృషి, విద్యాపై ఉన్న ఆసక్తి వల్ల ఈ విజయాన్ని సాధించగలిగింది. ఆమె సాధించిన ఈ ఫలితంపై గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు, ఉపాధ్యాయులు అందరూ హంసికను హృదయ పూర్వకంగా అభినందించారు. ఆమె భవిష్యత్తు మరింత మెరుగ్గా ఉండాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. ఇలాంటి విద్యార్థులు సమాజానికి ప్రేరణగా నిలుస్తారు. హంసికకు మెరుగైన విద్యలభించేందుకు మద్దతు అందించాల్సిన అవసరం ఉంది. ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో ఇంకా పెద్ద స్థాయిలో నిలవాలని ఆశిస్తున్నామన్నారు.

## ఎమ్మిగనూరులో రెండు కొత్త ఎక్స్‌ప్రెస్ బస్సుల ప్రారంభం

- ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- ఏపీఎస్ఆర్టీసీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 23 (జనస్వరం) :** స్థానిక ఏపీఎస్ఆర్టీసీ డిపోలో రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి ప్రారంభించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో డిపో మేనేజర్ సి.మద్దిలేటి నాయుడు పుష్పగుచ్ఛం, శాలువాతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, సహాయ కార్యదర్శి ఎం.ఎండి. షరీఫ్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ, "నా తండ్రి దివంగత నేత బీవీ మోహన్ రెడ్డి కాలంలో ఆర్టీసీ అభివృద్ధి చెందింది. అదే మార్గంలో నేను ముందుకెళ్తున్నాను" అన్నారు. పట్టణంలో గత ప్రభుత్వ పాలనలో క్రమం తప్పిన చెత్త సమస్యలను పరిష్కరించామని, కూటమి ప్రభుత్వం వచ్చాక 23 కొత్త బస్సులు డిపోకు సమకూర్చామని వివరించారు. ఈ కొత్త బస్సుల్లో ఐదు బళ్లారి, మూడు బెంగళూరు, నాలుగు శ్రీశైలం, ఒకటి ఆదోని, ఒకటి కర్నూలు, మరోటి అనంతపురం వంటి ప్రాంతాలకు ఎక్స్‌ప్రెస్ సేవలు ప్రారంభమయ్యాయని తెలిపారు. అలాగే హైదరాబాదుకు ఒక సూపర్ లగ్జరీ బస్సు, నెల్లూరుకు రెండు, బెంగళూరుకు రెండు, తిరుపతికి రెండు సూపర్ లగ్జరీ బస్సులు నడపనున్నట్లు చెప్పారు. రాజధాని విజయవాడకు త్వరలోనే స్లీపర్ కోచ్ బస్సులు రానున్నాయని వెల్లడించారు. స్కూల్ పిల్లలు ఇబ్బంది పడకుండా కర్నూలు మీదుగా గూడూరు వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు తెలిపారు. "బస్టాండ్ ను సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడమే మా లక్ష్యం" అని శాసన సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఆర్టీసీ ఉద్యోగులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ తొలి మహిళా స్కై లైసెన్స్ డ్రైవర్ సంధ్యా రాణి



**పులివెందుల, ఏప్రిల్ 23 (జనస్వరం) :** పారాచ్యూట్ స్కై డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ఏపీ తొలి మహిళగా కడప జిల్లా ప్రొద్దుటూరు చెందిన సంధ్యారాణి నిలిచింది. కష్టసాధ్యమైన స్కై డ్రైవింగ్లో అనేక గాయాల పాలైనా చివరకు సంధ్యారాణి అనుకున్నది సాధించింది. హైదరాబాద్లో సాఫ్ట్వేర్‌గా పనిచేస్తున్న సంధ్యారాణి ఈ ఘనత సాధించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలిపారు.

# నియోజకవర్గంలో ఎక్కువమంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించాలి

**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,**
**జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్**



**జగ్గంపేట, ఏప్రిల్ 23 (జనస్వరం) :** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవి, సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలనతో ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ స్థాపించడానికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, మా తండ్రి జ్యోతుల నెహ్రూ, మా నాయకులు కార్యకర్తల సహకారంతో స్థాపించారని, అదేవిధంగా నియోజవర్గంలోని ఆడపిల్లలకు పెళ్ళికానుక రూ.20 వేలు అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 250 ఆడపిల్లల పెళ్లిళ్లకు అందించామని, ఇంకా 130 మంది ఆడపిల్లల పెళ్లిళ్ల అప్లికేషన్లు రెడీగా ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో మెగా డీఎస్సీలో ఎక్కువమంది ఉత్తీర్ణత సాధించాలని ఈ కార్యక్రమం తీసుకున్నామన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గతంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా టెట్ కోచింగ్ ఇప్పించామని, అందులో 436 మంది కోచింగ్ తీసుకోగా 349 మంది క్వాలిఫై అయ్యారని, ఇప్పుడు మళ్లీ మెగా డీఎస్సీ కోచింగ్‌కు 193 మంది అప్లికేషన్ పెట్టుకున్నారని, 349 మంది ఈ కోచింగ్ సెంటర్‌కి హాజరై ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలని ఆయన కోరారు. ముఖ్యంగా మెగా డీఎస్సీ కోచింగ్‌కు రాష్ట్రంలోనే బెస్ట్ పేకాలిటీ తీసుకురావడం జరుగుతుందని మీకు కావలసిన అన్ని వసతులతో పాటు భోజనం, టీ ఏర్పాటు చేయనున్నారని, డీఎస్సీ కోచింగ్‌కు నియోజకవర్గంలోని అభ్యర్థులందరూ హాజరై ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే నెహ్రూ ఆకాంక్షించారు. విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేయాలని ఉద్దేశంతో భూపతిపాలెం స్కూల్ ఒక రోల్ మోడల్‌గా తీసుకుని ఆరు సార్లు స్కూల్‌కి వెళ్ళానని, ఈరోజు 100 శాతం టెన్త్ క్లాస్‌లో పాస్ అయ్యారని, అదేవిధంగా నియోజకవర్గం ప్రభుత్వ పాఠశాలలన్నీ కూడా వచ్చే విద్యా సంవత్సరం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కుంచె రాజా, జీనుమణి బాబు, అడబాల భాస్కరరావు, అడబాల వెంకటేశ్వరరావు, ఉంగరాల రాము, వీరం రెడ్డి కాశిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పాలచర్ల నాగేంద్ర చౌదరి, జంపన సీతారామచంద్ర వర్మ, బొల్లం రెడ్డి రామకృష్ణ, పైడిపాల సూరిబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, గుడాల రాంబాబు, కుర్లచిన్న బాబు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సభ్యులు, డీఎస్సీ కోచింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కశ్మీర్ ఉగ్రదాడికి గుడివాడలో జనసేన నిరసన

**- గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో**
**పార్టీ జెండా అవనత కార్యక్రమం**



**గుడివాడ, ఏప్రిల్ 23 (జనస్వరం) :** కశ్మీర్‌లో మంగళవారం జరిగిన ఉగ్రదాడిలో అమాయక భారతీయులు మరణించిన విషాద ఘటనపై గుడివాడ జనసేన పార్టీ శ్రద్ధాంజలి ఘటించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, దాడికి నిరసనగా బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా అవనత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ నాయకత్వం వహించారు. ఆయన మాట్లాడుతూ, దేశ భద్రతను భగ్నం చేసే ఇలాంటి ఉగ్రవాద చర్యలను జనసేన తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. అమాయకులపై జరిపిన ఈ దాడి పట్ల దేశం మొత్తం ఒక్కటై స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షుడు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, గుండు వెంకట్రావు, నాగుర్ బాషా, షరీఫ్, ఇమ్మిడిశెట్టి భాను, జనపాల కిరణ్, కోసూరి ఆంజనేయులు, వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిపై 7వ డివిజన్‌లో జనసేన జెండా అవనతం

**- దోమకొండ అశోక్ నేతృత్వంలో కార్యక్రమం**
**- పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మూడు రోజుల సంతాప దినాలు**



**విజయవాడ, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్మూ, కాశ్మీర్‌లోని బైసారన్ వద్ద పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ, జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు 7వ డివిజన్‌లో పార్టీ జెండాను అవనతం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయ కుడు దోమకొండ అశోక్ నేతృత్వం వహించారు. ఈ సందర్భం గా దోమకొండ అశోక్ మాట్లాడుతూ అమాయక ప్రజలపై ఉగ్ర వాదులు జరిపిన దాడి పిరికితనానికి నిదర్శనమని, ఇటు వంటి కార్యకలాపాలను ప్రోత్సహించే దేశాలపై భారత ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించాలని కోరారు. “భారతదేశం అనేక భిన్నతల మధ్య ఏకత్వాన్ని సూచించే గొప్ప దేశం. ఇలాంటి సంక్షోభ సమయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా నిలవాలి” అని ఆయన తెలిపారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉగ్రదాడిలో మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ మూడు రోజులపాటు పార్టీ జెండాలను సగం వరకు అవనతం చేయాలని ఆదేశించినట్లు అశోక్ పేర్కొన్నారు. “మోదీ నేతృత్వంలో ఉగ్రవాదాన్ని నాశనం చేయాలి. జనసేన పార్టీ ప్రజల సంక్షేమం కోసం పటిష్టంగా పోరాడుతుంది” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ ఉపాధ్యక్షులు ఉమామహేశ్వర రావు, బండి ప్రదీప్, బందారు విజయ్, తాడివలస చంటి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డిని ప్రసన్నం చేసుకోవడానికి కొందరు ఐపీఎస్ అధికారులు రాజ్యాంగ బద్ధతను తుంగలో తొక్కారు

**- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి ఆనంద సూర్య**

**మంగళగిరి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జగన్ రెడ్డిని ప్రసన్నం చేసుకోవడానికి కొందరు ఐపీఎస్ అధికారులు రాజ్యాంగ బద్ధతను తుంగలో తొక్కారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి ఆనంద సూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ ప్రభుత్వం పాలనను, పోలీసు అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు. ఆనంద సూర్య మాట్లాడుతూ, “జగన్ రెడ్డిని ప్రసన్నం చేసుకోవడానికి కొందరు ఐపీఎస్ అధికారులు రాజ్యాంగ బద్ధతను తుంగలో తొక్కారని” ఆరోపించారు. తాడేపల్లి ప్యాలెస్ పాలేరుగా మారిన పీఎస్ ఆంజనేయులు 40 రోజులపాటు ఓ మహిళను అనాథలా బంధించి, మానసికంగా, శారీరకంగా హింసించారని పేర్కొన్నారు. “ఐపీఎస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించే ముందు చేసే ప్రమాణాన్ని విస్మరించి, అధికార బలాన్ని దుర్వినియోగం చేసి వైసీపీ నేతల కోసం పనిచేసిన ఈ తీరుపై పోలీసుశాఖ తలదించుకోవాలి” అన్నారు. “జగన్ రెడ్డి అనుచరులుగా మారిన అధికారులు నేడు ఊసలు లెక్కబెడుతుంటే, వైసీపీ నేతలు అక్కుపక్షి పత్రికలతో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు” అని విమర్శించారు. “కాదంబరి జత్వానీపై జరిగిన అమానవీయ ఘటనలో ప్రభుత్వం అధికారులను దుర్వినియోగం చేసి, మహిళ హక్కులను తుంగలో తొక్కిందని” ఆరోపించారు. “న్యాయం ఎప్పటికైనా పైచేయి సాధిస్తుందని, దుర్మార్గానికి సహకరించిన వారంతా శిక్షకు గురవుతారని” హెచ్చరించారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల స్వీకరణ

**- బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ కు పలు ఫిర్యాదులు**

**మంగళగిరి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన పౌరులు తమ సమస్యలతో అర్జీలు సమర్పించారు. భూ కబ్జాలు, తాగునీటి సమస్యలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, అక్రమ రిజిస్ట్రేషన్లకు సంబంధించి పలువురు బాధితులు తమ విన్నవినలను తెలిపారు.

- నెల్లూరు జిల్లా కలిగిరి మండలం గుడ్లదోన గ్రామానికి చెందిన శ్రీదేవి అనే మహిళ తన భూమిని వైసీపీ నాయకులు అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, పంటను ధ్వంసం చేసి ఆస్తి నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. దీనిపై న్యాయం చేయాలని బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్‌కు అర్జీ సమర్పించారు.
- ఏలూరు జిల్లా పోలవరం గ్రామ ప్రజలు తమ గ్రామంలో తాగునీటి కొరత తీవ్రమైందని, జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసి గోదావరి నీటిని అందించాలని విజ్ఞప్తి చేశారు.
- కర్నూలు మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ నగర్‌లో ఉన్న 7.5 ఎకరాల పార్క్ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించారని ఎమ్. నాగరాజు తెలిపారు. ఆ స్థలాన్ని తిరిగి ప్రభుత్వ కంట్రోల్‌కి తీసుకుని పార్క్‌గా అభివృద్ధి చేయాలని కోరారు.
- చిత్తూరు జిల్లా పుంగనూరు మండలానికి చెందిన డి.సరళ తన అత్తగారి ఆస్తిని అక్రమంగా వేరే వ్యక్తికి రిజిస్ట్రేషన్ అయ్యేలా చేసినట్లు ఆరోపించారు. వీఆర్వో సహకారంతో నకిలీ పత్రాలు తయారు చేశారని పేర్కొంటూ, దీనిపై విచారణ జరిపి అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రజల సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ఉన్నట్లు కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ తెలిపారు.

# తెలంగాణ ఫలితాల్లో నంద్యాల విద్యార్థినికి ద్వితీయ స్థానం



**నంద్యాల, ఏప్రిల్ 23 (జనస్వరం) :** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ సీనియర్ ఫలితాలలో నంద్యాల జిల్లా విద్యార్థిని పోలేపల్లి లక్ష్మీ సహస్ర అద్భుత ప్రతిభ కనబరిచింది. ఎంపీసీ విభాగంలో 1000కి 993 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని ఆక్రమించింది. తల్లిదండ్రులు సుధీర్ కుమార్, అనూష దంపతులు తెలిపిన ప్రకారం సహస్ర గతంలో పదవ తరగతిలోనూ ప్రతిభ చూపింది. కేశవరెడ్డి స్కూల్‌లో 600కి 590 మార్కులు సాధించింది. ప్రస్తుతం హైదరాబాదులోని ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ చదువుతూ, జేఈఈ మెయిన్స్‌లో 95.765 పర్సెంటేజ్ సాధించింది. ప్రస్తుతం జేఈఈ అడ్వాన్స్‌డ్ కోసం ప్రిపరేషన్ చేస్తోంది. లక్ష్యంగా ఐఐటీలో చేరడమే అని విద్యార్థిని సహస్ర పేర్కొంది. ఈ సందర్భంగా మిత్ర జ్యోతి సేవా సభ్యులు ఉస్మాన్, రాజేష్, పట్టణ కురువ సంఘం అధ్యక్షుడు కిరణ్ సహస్రను అభినందించారు. చిన్ననాటి నుంచే చదువుల పట్ల ప్రత్యేక ఆసక్తి చూపుతూ ప్రతిభను నిరూపించుకుంటోందని వారన్నారు. రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి నంద్యాలకి గర్వకారణంగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు.

# పేదల ప్రాణాలను కాపాడుతున్నాం : టీడీపీ



**పులివెందుల, ఏప్రిల్ 23 (జనస్వరం) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతో మంది పేదల ప్రాణాలను కాపాడుతున్నామని టీడీపీ జిల్లా కార్యదర్శి మైసూరా రెడ్డి వెల్లడించారు. శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. స్థానిక బయమ్మ తోట వీధికి చెందిన ఫిలిక్స్ అమృత్ చౌదరికు రూ.50,000లు, చాకల సావిత్రికి రూ.40,500లు, శ్రీరామగుడి వీధికి చెందిన గంగనపల్లి బేగంబీకి రూ.40,351లు, మిస్సమ్మ బంగ్లా వీధికి చెందిన షేక్ కలి మునిషాకు రూ. 20,000ల చెక్కులను లబ్ధిదారుల ఇంటి దగ్గరకే వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బొజ్జ మైసూరా రెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం చంద్రబాబు, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తాళ్లపల్లి వెంకటేశ్వరరెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, షేక్ మహమ్మద్ రఫీ, షేక్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# హైదర్‌నగర్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

**- “దాడికి ప్రతి దాడి - ఖబర్దార్ ఉగ్రవాదుల్లారా”**
**- రవికుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ హైదర్‌నగర్ నిజాంపేట్ చౌరస్తాలో జనసేన పార్టీ కార్యకర్తలు ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, అమాయక పర్యాటకులపై పేర్లు, మతం కనుగొని తుపాకీ తూటాలు పేల్చడం పిరికిపంద చర్య అని ధ్వజమెత్తారు. “తగిన మూల్యం చెల్లించాల్సిందే. ఇది చెల్లించుకునే కాలం. దేశమంతటా ఏకమై ఈ మతోన్మాద శక్తులను చెరిపివేయాల్సిన అవసరం ఉంది,” అని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పౌరులు కూడా ఉన్నట్లు సమాచారం, వారిలో ఐఏఎస్ అధికారి, ఇన్వెస్టిగేషన్ బ్యూరో అధికారితో పాటు ఇటీవలే వివాహం జరిగిన దంపతులు ఉన్నట్లు తెలిపారు.

**అంతర్జాతీయ స్థాయిలో ఖండన :**

ఈ దుర్మార్గ చర్యపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వయంగా భారత ప్రధానితో మాట్లాడి సంఘీభావం తెలియజేశారని రవికుమార్ తెలిపారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే శ్రీనగర్ చేరుకొని సమీక్ష సమావేశాలు నిర్వహించారని, ప్రధాని మోడీ దుబాయ్ పర్యటనను మధ్యంతరంగా ముగించుకొని భారతదేశానికి చేరుకున్నారని వెల్లడించారు. “కుల, భాష, ప్రాంతాలతో మనం పరస్పరం విభజించుకుంటున్న సమయంలో, ఒక ఉగ్రవాది మాత్రం మతం చూసి చంపుతున్నాడు. ఇది ప్రతి భారతీయుడు గమనించాల్సిన విషయం,” అని రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను ప్రజా క్షేత్రంలో ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యవర్గ సభ్యులు సురభి రవీంద్రరావు, రామరాజు, కేశవులు, మణి భూషణ్, నర్సింగ్ యాదవ్, నాగులు గౌడ్, డాక్టర్ వంశీ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, డాన్స్ కృష్ణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ శతవాహన విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల ధర్నా

**భత్యాల పెంపు, తగిన జీతాల కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి**




**కరీంనగర్, ఏప్రిల్ 23 (జనస్వరం) :** శతవాహన విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు మంగళవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ధర్నాకు దిగారు. తక్కువ జీతాలు, ఆలస్యంగా జీతాల చెల్లింపులు, తగిన భత్యాల లేమి కారణంగా ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. ఉద్యోగులు మాట్లాడుతూ “ఇన్నాళ్లు విశ్వవిద్యాలయానికి సేవలందిస్తున్నా, ప్రభుత్వం గానీ, యూనివర్సిటీ యాజమాన్యం గానీ మాకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదు. మాకు కనీస వేతనంతోపాటు డీఏ, హెచ్ఆర్ఏ వంటి భత్యాలు అందేలా చర్యలు తీసుకోవాలి. ఇకపై ఈ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తాం” అని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించారు. ఉద్యోగుల డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి తగిన పరిష్కార మార్గాలు ఆలోచించాలని వారు కోరుతున్నారు.

# జోరుగా ఉపాధి హామీ పనులు





**భైంసా, ఏప్రిల్ 23 (జనస్వరం) :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు దేగాం గ్రామంలో జోరుగా కొనసాగుతున్నాయి. మండు టెండల్లోనూ కూడా కూలీల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నాయి. రోజురోజుకు ఎండలు పెరగడంతో కూలీలు హాజరు ఆన్‌లైన్‌లో వేయడానికి కోసం కూలీలు సాయంతో ఫీల్డ్ అసిస్టెంట్ దత్తు పందిరి వేసుకున్నాడు. ఎండలో హాజరు వేస్తున్నా క్రమంలో ఫోన్ ఎండకు వేడి అయి పనిచేయడం లేదని కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్ దత్తు అంటున్నారు. పని చేసి పందిరి కింద వచ్చి కాసేపు సేద తీర్చుకుంటున్నామని కూలీలు అంటున్నారు.

## చల్ల చింతలపూడిలో రక్షణ సువార్త ఉజ్జీవ మహాసభలు

**ప్రముఖ దైవజనులు పాస్టర్ సిరిపల్లి సుధాకర్ రావు ప్రసంగం**



**దెందులూరు, ఏప్రిల్ 23 (జనస్వరం) :** మండలంలోని చల్ల చింతలపూడి గ్రామంలో గౌడ వీధిలో ఉన్న క్రీస్తు సువార్త సహవాసం ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో రక్షణ సువార్త ఉజ్జీవ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ సభల్లో ప్రముఖ దైవజనులు పాస్టర్ సిరిపల్లి సుధాకర్ రావు ముఖ్య ప్రసంగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి క్రైస్తవుడు పొరుగు వారిని ప్రేమిస్తూ, దేవునికి ఇష్టమైన రీతిలో జీవించాలి. సేవా దయ, కరుణతో నిండి, ఆధ్యాత్మిక చింతన కలిగి, ఎవరినీ ఆశించకుండా క్రీస్తుకి ఇష్టమైన మార్గంలో జీవించాలి" అని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు రాజమండ్రి నుండి పాస్టర్ రవితేజ డేవిడ్, విజయవాడ నుండి పాస్టర్ ప్రభుతేజ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే యువ పాస్టర్లు సిరిపల్లి సుజిరాజ్ పాల్, సరిపల్లి సునీల్ తదితరులు వాక్య ప్రవచనాలు అందించి, భక్తులను ఉద్దేశించి ఆత్మీయ సందేశాలు అందించారు. ఈ సభల్లో గ్రామస్థులు, సంఘస్తులు, పాస్టర్లు, చిన్నారులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక తృప్తి పొందారు. ఉజ్జీవ సభల ద్వారా సంఘానికి కొత్త శక్తిని, సంఘటితతను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయని నిర్వాహకులు తెలిపారు.

## పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు దిగులు చెందకండి

**కొల్లేరు సంక్షేమ సమితి చైర్ పర్సన్ ముంగర ఉమాదేవి**



**ఏలూరు, ఏప్రిల్ 23 (జనస్వరం) :** విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని మనస్థాపం చెందకుండా మరో మరో పరీక్ష రాసేందుకు ధైర్యంగా ముందుకు సాగితే రెండోసారి పరీక్షల్లో కచ్చితంగా మంచి మార్కులతో ఉత్తీర్ణత చెందుతారని దెందులూరు రూరల్ మండలం పైడి చింతపాడుకి చెందిన ముంగర ఉమాదేవి అన్నారు. పదో తరగతి పరీక్షలు ఫలితాలు వచ్చిన సందర్భంగా ఆవిడ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష గాని, మరే పరీక్షలోనైనా మార్కులు తక్కువ వచ్చాయని లేదా జిల్లా ఫస్ట్ రాలేదని ఏ విద్యార్థి, ఏ విద్యార్థిని ఎలాంటి ఆందోళన చెందవద్దని, విద్యార్థులు కొన్ని పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకుని చదువులో ముందుకు సాగాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు సైతం తక్కువ మార్కులు వచ్చాయని మీ పిల్లలను దండించడం వంటివి చేయవద్దని, ఈనాటి బాలలే రేపటి బావి భారత పౌరులని దెందులూరు నియోజకవర్గ టీడీపీ మహిళా నాయకురాలు. కొల్లేటి ఆడపడుచు పైడిచింతపాడు గ్రామానికి చెందిన మహిళ సీనియర్ నాయకురాలు, కొల్లేరు సంక్షేమ సమితి చైర్ పర్సన్ ముంగర ఉమాదేవి విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## 'పది' ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు



**ఏలూరు, ఏప్రిల్ 23 (జనస్వరం) :** పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉత్తీర్ణులు కాలేకపోయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని, జీవితం రెండవ అవకాశం ఇస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మనోధైర్యం కల్పించారు. మే 19 నుండి 28 వరకు జరిగే సప్లి మెంటరీ పరీక్షల్లో విజయం సాధించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. ఈ సంవ త్సరం మొత్తం 6,14,459 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 4,98,585 మంది ఉత్తీర్ణుల య్యారని, ఉత్తీర్ణత శాతం 81.14 శాతం రావడం వెనుక రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యల ఫలితం అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. మొత్తం 1,680 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించడం సంతోషం కలిగించిందని ఎంపీ పేర్కొన్నారు. ఏలూరు జిల్లాలో 77.24 శాతం ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, అధికారులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు తెలిపారు.

## పదో తరగతిలో స్కూల్ టాపర్‌గా గుత్తా రమ్యశ్రీ



**ముదిగుబ్బ, ఏప్రిల్ 23, (జనస్వరం) :** శ్రీ సత్యసాయి జిల్లాలో మండల కేంద్రమైన ముదిగుబ్బలో గుత్తా రమ్యశ్రీ స్కూల్ టాపర్‌గా నిలిచారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం విడుదల చేసిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో 589 మార్కులు సాధించారు. వివరాల ప్రకారం మండలంలోని సానేవారిపల్లి గ్రామానికి చెందిన గుత్తా రమ్యశ్రీ ముదిగుబ్బలోని పివిఎస్ పాఠశాలలో పదోతరగతి చదివారు. రమ్యశ్రీ స్కూల్ టాపర్‌గా నిలవడమే కాకుండా, మండల స్థాయిలో రెండో ర్యాంకును సాధించారు. విద్యార్థిని తల్లిదండ్రులు గుత్తా దామోదర్ నాయుడు, లావణ్య వ్యవసాయం చేస్తూ కష్టపడి కూతురుని చదివించారు. వారి పెద్ద కూతురు మంజుశ్రీ అనంతపురంలో ఇంటర్మీడియట్ సీబీఎస్ఈ పరీక్షలు రాశారు. తమకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కూడా తల్లిదండ్రులు ఆడపిల్లలను చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పిల్లలు కూడా పట్టుదలతో చదివి తల్లిదండ్రుల ఆశలను నెరవేరుస్తున్నారు. పరీక్షలలో మంచి మార్కులు సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారు. ఉన్నత ఆశయ సాధన కోసం శక్తివంచన లేకుండా కృషి సాగిస్తున్నారు. మనోవికాసానికి, సమగ్ర అభివృద్ధికి విద్యాభ్యాసంతో పాటు ఆట పాటలలో కూడా తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. రమ్యశ్రీ పదో తరగతి ఫలితాల్లో సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో 100కు 100 మార్కులు సాధించి తన ప్రత్యేకతను చాటుకున్నారు. మెరుగైన మార్కులు సాధించిన రమ్యశ్రీని, తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యంతో పాటు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, బంధుమిత్రులు ప్రత్యేకంగా అభినందించారు. తనను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు రమ్యశ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ర

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**యలమంచిలి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** పట్టణంలో గురువారం 33/11 కేవీ యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో టౌన్ -1 ఫీడర్, 11 కేవీ, టౌన్ -IV ఫీడర్ సంబంధించి కొత్త ఫీడర్ లైన్ నిర్వహణ కొరకు సంబంధించి లైన్ నిర్వహణ పనులు (ఆర్‌డిఎస్ఎస్), లైన్ మెయింటనెన్స్ (పిఎంఐ ట్రీ కటింగ్) పనులు నిమిత్తం ఉదయం 08:00 నుండి సాయంత్రం 05:00 గం.ల వరకు మిలటరీ కాలనీ, కొత్తపేట, యానాద్రి కాలనీ, స్టేషన్ రోడ్, మైన్ రోడ్, ద్వారకానగర్, నెహ్రూనగర్, ఎర్రవరం, కొత్త ఎర్రవరం, లైన్ కొత్తూరు, సోమన్నపాలెం ప్రాంతాలలో కరెంటు సప్లై నిలిపివేయనున్నారు. వినియోగదారులు సహకరించవలసిందిగా ఏపిఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపేరేషన్స్ కె.రాజశేఖర్ కోరారు.

## పల్లా శ్రీనివాసరావును రాష్ట్ర టీడీపీ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలి

- పల్లా అనుచరుడు ప్రసాద్‌లు చేసిన ఆరోపణలపైన, పల్లా శ్రీనివాసరావుపైన సీబీఐ విచారణ చేయించాలి
- 29న విశాఖకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాక
- గాజువాకలో పరిస్థితిపై చంద్రబాబు ఒక గంట సమయం కేటాయిస్తే వాస్తవాలు తెలుస్తాయి
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్



**విశాఖపట్నం, ఏప్రిల్ 23 (జనస్వరం) :** టీడీపీ సంస్కృతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పల్లా శ్రీనివాస్ రావును తక్షణమే పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే బుధవారం డాబా గార్డెన్స్‌లోని వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఒక మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తన పట్ల టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అనుచితంగా ప్రవర్తించారని.. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో మాట్లాడినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే పల్లా శ్రీనివాసరావు అనుచరుడు ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. బి.వి.రామ్ ఒక లుచ్చా, బ్లాక్ మైలర్, తెలుగు శక్తికి అధ్యక్షుడు కాదు.. తెలుగు బ్రోకర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. "నా మనోభావాలు దెబ్బ తిని ఆవేదనను వ్యక్తం చేస్తే పల్లా అనుచరుడికి వచ్చిన నొప్పి ఏంటి" అని బి.వి.రామ్ ప్రశ్నించారు. పల్లా శ్రీనివాసరావు చెప్పిన మీదటే ప్రసాద్‌లు తన గౌరవానికి భంగం కలిగిస్తూ వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. పల్లా అనుచరుడు చేసిన ఆరోపణలు నిజమో కాదో తెలియాలంటే.. తనపైన పల్లా శ్రీనివాసరావుపైన సీబీఐ చేత విచారణకు డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు అక్రమాలకు పాల్పడుతున్నారని.. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ గాజువాక జంక్షన్‌లో పల్లా శ్రీనివాసరావు సమీప బంధువుకు చెందిన ఒక భారీ భవన నిర్మాణానికి అనుమతులు లేకపోయినప్పటికీ నిర్మాణ పనులు చకచగా కొనసాగుతున్నాయన్నారు. ఈ నెల 29న సీఎం చంద్రబాబు నాయుడు విశాఖపట్నం వస్తున్నారని, ఒక గంట పాటు సమయం కేటాయిస్తే గాజువాకలో పల్లా శ్రీనివాసరావు చేస్తున్న అరాచకాలను ప్రజలే తెలియజేస్తారన్నారు. పల్లా శ్రీనివాసరావు ఇటీవల తన పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు సంబంధించి ఆధారాలు ఉన్నాయని, వాటిని చంద్రబాబు సమక్షంలోనే బయటపెడతానని బి.వి.రామ్ ప్రకటించారు.

**గాజువాక పోలీస్ స్టేషన్లో పల్లా శ్రీనివాస్‌పై తెలుగు శక్తి ఫిర్యాదు :**

ఈ క్రమంలోనే గాజువాక పోలీస్ స్టేషన్‌లో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తన గౌరవానికి విఘాతం కలిగించారని ఫిర్యాదు చేశారు. పల్లా శ్రీనివాసరావును ఏ1, ప్రసాదుల శ్రీనివాస్‌ను ఏ2 నిందితులుగా చేర్చాలని ఆ ఫిర్యాదులో పేర్కొనని బి.వి.రామ్ తెలిపారు.

## టీడీపీ మైనార్టీ నాయకులు వాస్తవాలు మాట్లాడాలి : వైసీపీ



**పులివెందుల ఏప్రిల్ 23 (జనస్వరం) :** నేను ముస్లిం మైనార్టీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వైసీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ జహీర్ అహ్మద్, యువ నాయకులు మా భాష (చోటు), షేక్ నజీర్ పేర్కొన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ టీడీపీకి చెందిన మా సోదరులు ముస్లిం మైనార్టీ నాయకుడు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ పులివెందులలో షాదిఖానా చంద్రబాబు ప్రభుత్వంలో వచ్చిందని చెప్పడం జరిగిందని, ఇది ఎంతవరకు సమంజసం ఆయనకే తెలియాలన్నారు. అసలు వాస్తవాలు మీకు తెలిసి మాట్లాడితే బాగుంటుందన్నారు. దివంగత వైఎస్సార్ హయాంలో షాది ఖానా ఏర్పాటు చేశారని, అందుకు సంబంధించి షాదీ ఖానాను స్వయంగా సీఎం హోదాలో ప్రారంభించినట్లు తెలిపారు. అందుకు సంబంధించి శిలా ఫలకం కూడా మీకు పెడుతున్నామని చూడాలన్నారు. ఈద్గాకు సంబంధించిన 2.62 ఎకరాలు భూమి రిజిస్ట్రేషన్ హక్కుదారులకు, భూమిలో పోజిషన్ సర్టిఫికెట్ ఉన్నవారికి వైఎస్ కుటుంబ సభ్యులు పులివెందుల ముస్లింలకు ఈద్గా ఏర్పాటు కోసం డబ్బులు మంజూరు చేశారని, అంతే గానీ రౌడీలకు, గుండాలకు, కబ్జాదారులు కాదన్నారు. ఒక వేళ అలా అనుకుంటే ఈద్గా పడగొట్టిన వారి పైనా కఠిన చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అప్పుడు ఉన్నది టీడీపీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. అలా కాకుండా ఏదో అవాస్తవాలు మాట్లాడడం ఎంతవరకు సబబు, పార్టీలో పదవి ఇచ్చారని దానిని అడ్డుపెట్టుకొని అబద్ధాలు మాట్లాడడం ముస్లిం సోదరులకు తగదని హితవు పలికారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు

**సీఐ వెంకట రమణ**



**పులివెందుల, ఏప్రిల్ 23 (జనస్వరం) :** శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ వెంకట రమణ హెచ్చరించారు. పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణ, నేరరహిత తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో బుధవారం రూరల్ సీఐ వెంకట రమణ ఆధ్వర్యంలో నాకబందీ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేరప్రవృత్తికి స్వస్తి పలకాలని సూచించారు. హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల జీవన విధానం, జీవనోపాధికై వారు చేస్తున్న వృత్తులపై పోలీస్ అధికారులు ఆరా తీశారు. నిరంతరం మీ కదలికలపై నిఘా ఉంటుందని, నేరప్రవృత్తిని విడనాడకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై గణ మద్దిలేటి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల రహిత సమాజం కోసం సమన్వయంతో పనిచేయాలి

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**పులివెందుల, ఏప్రిల్ 23 (జనస్వరం) :** సమస్యల రహిత సమాజం కోసం జిల్లాలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉమ్మడి కడప జిల్లా చిన్నమండెం మండలం, బోరెడ్డి గారి పల్లెలోని తమ నివాసంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా అన్నమయ్య జిల్లాలో ప్రజలు వివిధ సమస్యలపై ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. రాబోయే రోజులలో అన్నమయ్య జిల్లాను సమస్యలు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలను మంత్రి స్వీకరించి వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు.

## శ్రీ కోదండ రామచంద్ర స్వామివార్ల మందిర పునర్నిర్మాణ మహోత్సవం





**మంగళగిరి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** నియోజకవర్గానికి చెందిన ఇప్పటం గ్రామంలో పునర్నిర్మించబడిన శ్రీ కోదండ రామచంద్ర స్వామివార్ల ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ పుణ్యకార్యానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి జోగి రమేష్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి ఆలయాల పునర్నిర్మాణం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెరిగే అవకాశం కలుగు తుంది. శ్రీ రాముని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ దొంగిరెడ్డి వేమారెడ్డి, ఇప్పటం గ్రామ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ దర్శనం అనంతరం మాజీ మంత్రి జోగి రమేష్, మహానేత సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన, "సర్దార్ గౌతు లచ్చన్న గ్రామీణ ప్రజల హక్కుల కోసం పోరాడిన అమర నాయకుడు. ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయి," అన్నారు. ఈ కార్యక్ర మం సంప్రదాయ శ్రద్ధతో, గ్రామ ప్రజల చొరవతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.


## టూరిస్టులపై దాడి పిరికి పంద చర్య

**పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగతా శ్రీనివాస్**



**పాయకరావుపేట, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్ర దాడి పిరికి పంద చర్య అని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగతా శ్రీనివాస్ విమర్శించారు. స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ దాడిలో 30 మంది చనిపోవడం, మరికొంతమంది గాయపడటం తనను తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దాడిలో మరణించిన వాళ్లలో ముగ్గురు తెలుగువాళ్లు ఉండటం అత్యంత బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అలాగే ఉగ్రవాదంపై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర, ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జగతా శ్రీనివాస్ కోరారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన గోపన్నపాలెం హైస్కూల్ విద్యార్థిని తేజస్వి



**దెందులూరు, ఏప్రిల్ 23 (జనస్వరం) :** పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు సత్తా చాటాయి. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ఫలితాలను సాధించాయి. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో దెందులూరు మండలం మొత్తం మీద కె తేజస్వి ప్రథమ స్థానం సాధించింది. మండలం లోని గోపన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కే తేజస్వి అత్య ంత ప్రతిభ కనబరిచి 600 మార్కులకు 559 మార్కులు సాధించింది. రెండో స్థానం మేదినరావు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న చల్లారి రమ్యశ్రీ 600 మార్కులకు 557 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానం సాధించింది. కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జే, లోహిత్ 556 మార్కులు సాధించి మండలంలో మూడవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన ఈ విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్, అన్నమ్మలు అభినందించారు. వారితో పాటు ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు



**పులివెందుల, ఏప్రిల్ 23 (జనస్వరం) :** కడప జిల్లా సిద్దవటం మండలంలో 2022 లో జరిగిన అత్యాచారం, హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.లక్ష జరిమానా విధిస్తూ కడప 7వ ఏడీజే కోర్ట్ జడ్జి జీఎస్ రమేష్ కుమార్ తీర్పు ఇచ్చినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. బుధవారం ఎస్సై మాట్లాడుతూ.. ఓ మహిళ మాచుపల్లి గ్రామ రేణుక ఎల్లమాంబ గుడి ముందు పడుకుని ఉండగా నరసింహులు అలియాస్ బూపడు పట్టుడు కట్టెతో బలంగా కొట్టి గాయపరిచి అత్యాచారం చేయడంతో ఆమె మృతి చెందిందన్నారు. ఈ సంఘటనపై వాదోపవాదాలు విన్న అనంతరం పైవిదంగా తీర్పునిచ్చినట్లు ఎస్ఐ వెల్లడించారు.

### దేశ సమైక్యత శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను

# ప్రజాస్వామ్య యుతంగా ఎదుర్కొందాం..

- జనసేన కన్నీటి నివాళి..
- ఉగ్రదాడిని ఖండిస్తూ ఏలూరులో జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరశన కార్యక్రమం..
- పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులు అత్యంత హేయమైన పిరికిపంద చర్య..
- ఉగ్రదాడిలో మరణించిన మృతులకు నివాళులర్పిస్తూ, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు..




**ఏలూరు, ఏప్రిల్ 24 (జనస్వరం) :** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికి పంద చర్య అని, జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపాన్ని తెలియజేస్తూ మూడు రోజుల పాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు.. దీనిలో భాగంగా బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో శాంతియుతంగా నిరశన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ పెహల్గామ్ ఘటన దురదృష్టకరమన్నారు. దాడిలో మరణించిన వాళ్ళల్లో ముగ్గురు తెలుగు వాళ్ళు ఉండటం బాధాకరమని, ఉగ్రవాదమూకలు టూరిస్టులపై ఒక్కసారిగా కాల్పులు జరిపి చంపడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు ఇలా దాడులు చేయడం పిరికిపంద చర్య అని, ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. దాడిలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మృతులకు నివాళులర్పిస్తున్నామని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. దేశ సమగ్రత, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రజాస్వామ్య యుతంగా ఎదుర్కొందామన్నారు. ఉగ్రవాదులు దాడిలో మరణించిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. అమాయకులను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు, అల్లరిమూకలు దాడికి పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. 30 మంది హిందువులు అమాయకుల ప్రాణాలను బలిగొన్న అనేక మందిని గాయపర్చిన సంఘటన అనాగరిక చర్య అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా భారత్ ఐక్యంగా నిలుస్తుందన్నారు. అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని వారి ప్రాణాలను బలిగొన్న ఉగ్రమూకల అనాగరిక చర్య మానవత్వానికి మచ్చ అని పేర్కొన్నారు. పటాన్ కోట్, పుల్వామా దాడుల జాబితాలో పెహల్గామ్ దాడిని చేర్చకుండా దాడికి పాల్పడిన ఉగ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలన్నారు. పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అమాయకులు చనిపోవడం, వారిలో ఇద్దరు తెలుగు వారు ఉండటం తనను కలిచివేసిందన్నారు. కాశ్మీర్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించేలా దాడికి తెగబడిన ఉగ్రవాదులు పట్ల ఎన్డీఏ ప్రభుత్వం ఉపేక్షించబోదన్నారు. పెహల్గామ్ ఘటనను సీరియస్‌గా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, 44వ డివిజన్ కార్పోరేటర్ పొలిమేర దాసు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ, ప్రధాన కార్యదర్శులు సరిది రాజేష్, కావూరి వాణిశ్రీ, పల్లి విజయ్, వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు..

## శ్రీరామ రక్షా రథానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



**యలమంచిలి/రాంబిల్లి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** రాంబిల్లి మండలంలోని బుధవారం రాంబిల్లి, నేవీ కాలనీ, పెద కలవలపల్లి, వై లోవ గ్రామాలలో విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీరామరక్షా రథయాత్ర యలమంచిలి పురపాలక సంఘం చైర్ పర్సన్ పిళ్ళా రమకుమారి పర్యవేక్షణలో నిర్వహించారు. గ్రామాలలో ప్రజలు శ్రీరామరక్షా రథానికి కోలాటాలు తప్పుడు గుళ్ళతో స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. చిన్న పెద్ద తేడా లేకుండా బాల రాముని దర్శించుకున్నారు. వేద పండితులు శ్రీమన్నారాయణకి హారతి ఇచ్చే విధానంతో ప్రజలందరూ శ్రీరామభక్తిలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో వసంతవాడ దిన్ బాబు, వర్మ, రవి వర్మ, శివాజీ రాజా బహదూర్, కొల్లి అప్పారావు, చింతకాయల రాజు, పప్పు ఈశ్వరరావు, పడాల గుర్నాథరావు, మూర్తి శ్రీను, సర్పంచులు, ఎంపీటీసీలు, పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## 110 కేజీల గంజాయి స్వాధీనం.. నలుగురు వ్యక్తులు అరెస్ట్

### గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఆటో, ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్లు సీజ్



**చింతపల్లి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం గ్రామ సమీపంలో ముమ్మర వాహన తనిఖీలలో భాగంగా పోలీసులు 115 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని నలుగురిని వ్యక్తులను అరెస్టు చేసినట్లు సిఐ వినోద్ బాబు తెలిపారు. మంగళవారం ఆయన చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో అన్నవరం ఎస్సై వీరబాబుతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నవరం గ్రామ శివారులో పోలీసులు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగాఆటో మేము, ద్విచక్ర వాహనాన్ని పోలీసులు గమనించిన ఒక ఆటోలోని ఇద్దరు వ్యక్తులు, ద్విచక్ర వాహనంలో వస్తున్న మరో ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా.. పోలీసులు తక్షణమే స్పందించి వారిని పట్టుకున్నారన్నారు. అనంతరం ఆటోను ద్విచక్ర వాహనాలను తనిఖీ చేయగా.. ఆటోలో 115 కిలోల గంజాయి లభించిందన్నారు. పట్టుబడిన నిందితులపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం క్రైమ్ నెంబర్ 5/2025 కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టబడిన నిందితులను గంజాయి సరఫరాదారుని ఏ1గా, గంజాయి సాగు చేసి అమ్మేవాడిని ఏ2గా, బెంగళూరుకు చెందిన కొనుగోలుదారుడిని ఏ3గా, గంజాయి రవాణా నిర్వహించేవారిని ఏ4, ఏ5 కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 115 కిలోల గంజాయి, ఒక ఆటో, ఒక బైక్, రెండు సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అరెస్టు చేసిన నలుగురు వ్యక్తులను రిమాండ్‌కు తరలిస్తున్నామన్నారు. ఈ కార్యాచరణలో చురుకైన పాత్ర పోషించిన సిబ్బందిని అభినందించారు. గంజాయి సాగు రవాణాపై ఉక్కుపాదం మోపడం జరిగిందని మాదక ద్రవ్యాల రవాణాపై పోలీసుల దాడులు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

## జనసేన కన్నీటి నివాళి...

### పెహల్గాం ఉగ్రదాడి మృతులకు నివాళులు



**గుంతకల్, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్ముకాశ్మీర్‌లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గుంతకల్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పతాకాన్ని అవనతం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ మాట్లాడుతూ ఉగ్రవాద దాడిలో హతమైన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ జనసేన కన్నీటి నివాళులర్పిస్తుందని దేశ సమగ్రత, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రజాస్వామ్యుతంగా ఎదుర్కొంటామని, ఈ దుశ్చర్యను నియోజకవర్గ జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ, పట్టణ, మండల అధ్యక్షులు బండి శేఖర్, కురవ పురుషోత్తం జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, సీనియర్ నాయకులు గాజుల రాఘవేంద్ర, కథల వీధి అంజి, సుబ్బయ్య, సుంకర నాగరాజు, కసాపురం రామాంజి, జీవి రెడ్డి, మైనార్టీ నాయకుడు దాదు, ఆటో రామకృష్ణ, ముద్దలాపురం సూర్యప్రసాద్, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

## కొంతేరులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం



**యలమంచిలి (పాలకొల్లు), ఏప్రిల్ 23 (జనస్వరం) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జాబ్ కార్డ్ ఉన్నవారందరూ సద్వినియోగపరచుకోవాలని యలమంచిలి ఎంపీడీఓ ప్రేమాఅన్విత అన్నారు. బుధవారం మండలంలోని కొంతేరు గ్రామంలో నిర్వహించిన ఎన్ఆర్‌జీఎస్ గ్రామ సభలో ఆమె మాట్లాడారు. అనంతరం బత్తుల వారి పేటలో పనులను కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. అడవి పాలెం కొంతేరు గ్రామాలు పాలకొల్లు మున్సిపాలిటీలో కలవడానికి ఒప్పుకొని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో సందిగ్ధ పరిస్థితి ఏర్పడింది. అయితే చివరకు ప్రభుత్వం నుండి అనుమతులు రావడంతో ఎన్ఆర్‌జిఎస్ కార్యక్రమాలను కూటమి నాయకులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మండల టీడీపీ అధ్యక్షులు మామిడిశెట్టి పెద్దిరాజు, కడలి గోపాలరావు, కొంతేరు టీడీపీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, బీజేపీ నాయకుడు ఉన్నమట్ల కపర్ది, జనసేన జిల్లా నాయకులు ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, బొప్పన చిన్న బాతు రాజు మాతా రత్నరాజు, గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి హరి ప్రసాద్, పారుపల్లి సత్యనారాయణ పన్నాస నాగేశ్వరావు బత్తుల రాజు, కొయ్యే సహా దేవుడు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## యురేకా సైన్స్ ఎక్స్ పో విజేతల విద్యార్థులకు అభినందన

### చిన్నతనం నుంచి సైన్స్ పట్ల అవగాహన పెరగాలి



**నంద్యాల, ఏప్రిల్ 23 (జనస్వరం) :** నేడు ప్రపంచమంతా సైన్స్ విజ్ఞానంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి సైన్సు సబ్జెక్టు పట్ల అవగాహన కలిగి ఉండాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు నాగరాజు పట్టణ అధ్యక్షులు గోపాలు పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని శ్రీలక్ష్మి పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో యురోక సైన్స్ ఎక్స్ పో కార్యక్రమంలో భాగంగా జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు విజేతలయ్యారు. ఈ సందర్భంగా అభినందన సభను ఏర్పాటు చేశారు. అదే పాఠశాలలో చదువుతున్న తొమ్మిదవ తరగతి విద్యార్థులైన ఔకు అభిషేక్, ఉమర్, రిహన్‌లను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న సమాజాన్నికి అనుగుణంగా సైన్సు సబ్జెక్టుపై విద్యార్థులకు చిన్నతనం నుంచి అవగాహన కలిగించాలన్నారు. ఈనాడు అంతరిక్ష యాత్రలో కూడా సైన్స్ పరిజ్ఞానంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ రాకెట్ యుగంలో సైన్స్ సబ్జెక్టు ప్రపంచమంతా విస్తరించి ఉందన్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రశంసా పత్రం మెమెంటో ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఔకు అభిషేక్ తల్లిదండ్రులు ఔకు దయాకర్, ఔకు రేఖ, ఔకు విల్సన్‌తో పాటు ఉపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడులు హేయమైన చర్య

### జనసేన గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య



గుంటూరు, ఏప్రిల్ 23 (జనస్వరం) : కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలోని పహిల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 28 మంది అమాయకుల ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమైనదని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని హేయమైన చర్యగా అభివర్ణించిన వెంకటరత్తయ్య మాట్లాడుతూ, "ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సేదతీరుతున్న సమయంలో మానవత్వం లేని ఉగ్రవాద మూకలు, మతాన్ని ప్రశ్నించి అమాయకులపై విచక్షణలేని కాల్పులు జరపడం తట్టుకోలేనిదైన ఘటన. క్షణాల్లో కుటుంబాలు చెల్లాచెదురవడం, కళ్ళముందే ప్రాణాలు కోల్పోవడం ఆ ప్రాంతాన్నే ఉలిక్కిపాటుకు గురిచేసింది" అన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలకు విజ్ఞప్తి చేస్తూ, నిందితులను కఠినంగా శిక్షించాలని, ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు జనసేన పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు కూడా ఆయన ప్రకటించారు.

## "పది" ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ విద్యాలయ స్కూల్ విద్యార్థులు




SANDAKA MOHAN SAI · NAVAKOTLA GOWTHAM · PATHURI HEMA NAGA HARSHITHA · BALINA RAMCHARAN

**భీమడోలు, ఏప్రిల్ 23 (జనస్వరం) :** పదవ తరగతి ఫలితాల్లో గుండుగొలను శ్రీ విద్యాలయ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారని స్కూల్ ప్రిన్సిపల్ జి, సురేష్ అన్నారు. 2025 పదో తరగతి పరీక్షలకుగాను శ్రీవిద్యలయ స్కూల్ నుండి 72 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 550 పైబడి14 మందికి, 500 పైబడి 45 మంది, ఫస్ట్ క్లాస్ 68 మంది, సెకండ్ క్లాస్ 2 మంది, థర్డ్ క్లాస్1గా ఉత్తీర్ణత చెందారని ప్రిన్సిపల్ సురేష్ అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు వారికి విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులకు శ్రీ విద్యాలయ స్కూల్ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## లంబసింగి ఘాట్ రోడ్డులో రక్షణ భారీ కేడ్లు ఏర్పాటు





**చింతపల్లి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వ హయాంలో గతుకుల మాయమైన రహదారులను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం లంబసింగి ఘాటి రోడ్డు గుత్తేదారుడు చేంజిక్కించుకొని రహదారిని సుందరంగా నిర్మాణం చేపడుతున్నాడు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని లంబసింగి ఘాట్ రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రాంతాలను, ప్రమాదకర మలుపులను గుర్తించి ప్రమాదకర మలుపుల వద్ద రక్షణ గోడకు బదులు బారికేడ్లు నిర్మిస్తున్నారు. లంబసింగి అందాలతో పాటు పర్వత ప్రాంతాలను పర్యటక ప్రియులు చూసేందుకు అధిక సంఖ్యలో తరలి వస్తుంటారు. చింతపల్లి నర్సీపట్నం ప్రధాన రహదారిలో నిత్యం భారీ వాహనాలతో పాటు ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు ముందుగా హెచ్చరికగా ఉండును, వాహనాలు అదుపుతప్పి లోయలోకి పడిపోకుండా ఈ భారీకేడ్లు నుండి రక్షణ పొందెందుకు అవకాశాలు ఉన్నాయి. భారీకేడ్లు ఏర్పాటు చేసిన గుత్తేదారుడికి వాహనదారులు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## జమ్మూ కాశ్మీర్ పహాల్గాంలో పర్యాటకులపై దాడి

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష



**విజయవాడ, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష అన్నారు. ఈ దాడిలో 28 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన ఘటన బాధాకరమన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ "ఈ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. అలాగే గాయపడినవారికి త్వరగా కోలుకునే శక్తిని, వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని స్వాగతిస్తున్నామన్నారు. దాడిలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున కేంద్రం అందిస్తున్న ఆర్థిక సాయం కొంత మేర ఉపశమనం కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి అమానవీయ సంఘటనలు మరల జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## ఎస్ఎస్సీ ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని ప్రతిభ



యలమంచిలి, ఏప్రిల్ 23 (జనస్వరం) : బుధవారం విడుదలైన ఎస్ఎస్సీ 2024-25 ఫలితాలలో పట్టణంలో యలమంచిలి బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్స్ సంచలన ఫలితాలను సాధించింది. 600కిగాను 599 మార్కులతో యండ అనీషా బెస్ట్ స్టేట్ ర్యాంక్ సాధించింది. 592 మార్కులతో ఇద్దరు విద్యార్థినులు బి హేమశ్రీ, ఎం శరణ్య అత్యుత్తమ మార్కులు సాధించారు. 500కు పైగా మార్కులు సాధించిన వారు 101 మంది విద్యార్థులతో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం నిజంగా గర్వకారణం. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణ, నియోజకవర్గ ఎమ్మెల్యే విజయ్ కుమార్ 599 మార్కులు సాధించిన విద్యార్థినిని, అధ్యాపక సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం సురేష్, రీజనల్ ఇన్చార్జ్ రమణ, అసిస్టెంట్ కోఆర్డినేటర్ పట్నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ రిషికేష్ దాస్, డీన్ దత్తు, అసిస్టెంట్ ఇన్ శ్రీనివాస్, సి బ్యాచ్ ఇన్చార్జ్ లోవేశ్వరరావు, టెన్త్ క్లాస్ ఇన్చార్జ్ అప్పల నాగేశ్వరరావు, ఏవో ప్రకాష్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

# పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన భారత పౌరులకు సంతాపం

## పహల్గాం ఉగ్రవాద దాడిపై స్పందించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్


**ఉగ్రవాద దాడిలో మృతులకు కూటమి ఆధ్వర్యంలో సంతాపం**



**యలమంచిలి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సంతాపం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. అమాయక ప్రజలపై ఇలా దాడి చేయడం అమానుషమని, ఈ విధమైన హింసను ఏ రూపంలోనూ అంగీకరించలేమన్నారు. ఈ దాడిలో పాండురంగపురం, విశాఖపట్నానికి చెందిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగి జెఎస్ చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయినట్టు తెలిసి ఎంతో బాధ కలిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమయంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ బాధను తట్టుకునే శక్తిని పొందాలని ఆ దేవుణ్ణి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇటువంటి ఉగ్రవాద చర్యలకు సమాజంలో చోటు ఉండదని, దేశ భద్రత కోసం ప్రభుత్వం దృఢంగా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అష్టోత్తర శత కలశాభిషేకం

**మైహోమ్ ఇండస్ట్రీస్ శ్రీనగర్ కాలనీలో ఘనంగా నిర్వహణ**



**యలమంచిలి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** మండలంలోని ములకలపల్లి గ్రామంలోని మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) పరిధిలో గల శ్రీనగర్ కాలనీలో వెలసిన శ్రీశ్రీశ్రీ వ్యూహ లక్ష్మీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో శ్రీవారి బ్రహ్మోత్సవముల 4వ రోజు వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 23న స్వామివారికి అష్టోత్తర శత (108) కలశాలతో విశిష్టమైన అభిషేకం నిర్వహించగా, అనంతరం చక్రస్థానం కార్యక్రమం కూడా నిర్వహించినట్లు ఫ్యాక్టరీ సీనియర్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) బి.రామస్వామి వెల్లడించారు. ఈ పుణ్యకార్యక్రమంలో మైహోమ్ గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి దంపతులు, గ్రూప్ వైస్ చైర్మన్ వినోద్ బాబు, సంస్థ ఉద్యోగులు, కార్మికులు, గ్రామ పెద్దలు, సమీప గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామి వారి దర్శనం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. బ్రహ్మోత్సవాల విజయవంతమైన నిర్వహణలో భాగంగా స్వామివారి సేవలో భాగస్వామ్యం అయిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ గ్యారెంటీ కోర్స్



**యలమంచిలి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** పట్టణంలో శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాబోయే 2025 - 26 విద్యాసంవత్సరానికి సంబంధించి జాబ్ గ్యారంటీ నిచ్చే బీకాం( బీఎఫ్ఎస్ఐ) కోర్సును రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అనకాపల్లి జిల్లాకు సంబంధించి స్థానిక శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసింది. "బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్" అనే పేరు కలిగిన ఈ కోర్సును పూర్తి చేసే విద్యార్థులకు వారి ఇంటర్న్‌షిప్ లో స్కాలర్షిప్ ను ఇవ్వడంతో పాటు కోర్సు పూర్తి చేసిన తర్వాత ఉద్యోగాలను కూడా అందివ్వనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ చంద్రశేఖర్ తెలిపారు. 2025 - 26 విద్యాసంవత్సరానికి ఈ కోర్సును అనకాపల్లి జిల్లాలో ఒక్క తమ కళాశాలలోనే అనుమతించారని ఇది తమకెంతో గర్వకారణమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కళాశాలకు జాబ్ గ్యారంటీ కోర్స్ లభించడం పట్ల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిని జనసేన ఖండన

**నివాళులర్పించిన 47వ డివిజన్ జనసేన పార్టీ నాయకులు**



**విజయవాడ, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్మూకాశ్మీర్‌లోని బైసరాన్ ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో 28 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనపై జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది. ఈ దాడిని ఖండిస్తూ మంగళగిరి లోని రాష్ట్ర జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మూడు రోజులపాటు సంతాప దినాలుగా ప్రకటించడంతో పాటు పార్టీ జెండాను అవనతం చేసి మృతులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 47వ డివిజన్ కమిటీ తరపున మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు జనసేన తరపున ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ అశ్రునివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "దేశ పర్యాటక ప్రాంతాల్లో తన కుటుంబాలతో కలిసి విశ్రాంతి గడుపుతున్న అమాయక పౌరులపై ఇటువంటి దాడులు హేయమైనవి. ఈ చర్యలు దేశం అంతటా కలకలం రేపుతున్నాయి. ఇటువంటి ఉగ్రవాద చర్యలను దేశ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరు," అని స్పష్టం చేసింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, దేశభద్రతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చినట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## 10వ తరగతి ఫలితాలలో కైకలూరు భాష్యం ప్రభంజనం




**కైకలూరు, ఏప్రిల్ 23 (జనస్వరం) :** పదోవ తరగతి ఫలితాలు బుధవారం విడుదల కావడంతో కైకలూరు భాష్యం పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ముఖ్యంగా ఎమ్.రుద్రహాసిని 593 ప్రథమ స్థానం సాధించగా, పి.మానస రేఖ 591 ద్వితీయ స్థానం సాధించింది, వి.హనీష 590 తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి.రామాంజనేయులు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు మొత్తం హాజరైన 82 మంది విద్యార్థులలో 45 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారని, 400లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 47 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించడమే గాక ఈ ఫలితాల సాధనకై సహకరించిన తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ తరుణంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో ఆనందాన్ని పంచుకుని ఫోటో దిగారు. కార్యక్రమంలో ఛాంప్స్ హెచ్ఎంఎం. సరిత ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

**సర్వేపల్లిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**




**సర్వేపల్లి, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల స్మరణలో నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు నేతృత్వంలో సర్వేపల్లి హెడ్‌క్వార్టర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ నాయుడు మాట్లాడుతూ, "ధైర్యంగా భారత సైన్యాన్ని ఎదుర్కొలేని ఉన్మాదులు, భారత సైనిక దుస్తులు ధరించి ముసుగులో వచ్చి అమాయక యాత్రికులపై జరిపిన కాల్పులు అత్యంత హేయమైన చర్య. దేశ ప్రజలంతా ఈ దుర్మార్గమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు," అన్నారు. "మన దేశం ఈ మతోన్మాదాన్ని సహించదు. ఇటువంటి ఉగ్ర మూకలను భారత సైన్యం సమూలంగా చెరిపేస్తుంది అనే నమ్మకంతో ఉన్నాం. ఈ దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం," అని ఆయన పేర్కొన్నారు. ఈ వార్త తెలిసిన వెంటనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీవ్ర ఉద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారని తెలిపారు. ఈ ఘటనకు దేశవ్యాప్తంగా ప్రజలు స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పినిశెట్టి మల్లికార్జున్, సందూరి శ్రీహరి, చల్లా చెంచయ్య, మణి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, సుమన్, కిరణ్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపురంలో గంగిరెడ్డి వెంకట రమణ విగ్రహం ఆవిష్కరణ



**పాయకరావుపేట, ఏప్రిల్ 23 (జనస్వరం) :** మండలంలోని శ్రీరామపురంలో మాజీ సర్పంచ్ గంగిరెడ్డి వెంకట రమణ విగ్రహాన్ని బుధవారం మాజీ మంత్రి, వైసీపీఅనకాపల్లి జిక్లా అధ్యక్షులు గుడివాడ అమర్ నాథ్ ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్, పాయకరావుపేట వైసీపీ మండల అధ్యక్షులు చిక్కాల రామరావులతో కలసి గంగిరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ... శ్రీరాంపురం గ్రామ అభివృద్ధికి, ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబురావు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, ఎంపీపీ ఇసరపు తాతారావు, తిరుమలరాజు నరసింహరాజు, నక్కపల్లి వైసీపీ మండల అధ్యక్షులు సీరం నరసింహ మూర్తి, పాయకరావుపేట పంచాయతీ ఉప సర్పంచ్ జగతా శ్రీను, పాయకరావుపేట పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, మాసాహేబుపేట సర్పంచ్ గెడ్డమూరి శ్రీనివాసరావు (దొంగబాబు), పాల్మెన్ పేట సర్పంచ్ కోడా కోటేశ్వరరావు, పెంటకోట సర్పంచ్ చేపల తాతాజీ, కందిపూడి సర్పంచ్ పందిరి ధర్మజీ, గోపాలపట్నం సర్పంచ్ పన్నీరు పాపారావు, పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యజ్జల సత్యనారాయణ (అన్నవరం), పల్లెల వెంకట్, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, ముఖ్య నాయకులు, దివంగత నాయకులు గంగిరెడ్డి వెంకట రమణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 23, (జనస్వరం) :** వైసీపీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన భయానక ఉగ్రదాడికి నిరసనగా, అమరులైన సాధారణ ప్రజలు, పర్యాటకులు నివాళులర్పిస్తూ ఈ ర్యాలీ చేపట్టారు. వారిపట్ల గౌరవం చాటారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగి రమేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు జెడ్పీటీసీ గరికపాటి శ్రీదేవి, నాయకులు నాగి రెడ్డి, ఐటీ వింగ్ ప్రతినిధులు, ఎన్టీఆర్ జిల్లా నాయకుడు పుచ్చిగోళ్ల పండు, కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన పోరంకి శ్రీను, ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన రెంటపల్లి నాగరాజు పాల్గొన్నారు. కాగా, పలువురు కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జవాన్ల సాహసాన్ని స్మరించుకున్నారు. ర్యాలీలో దేశభక్తి నినాదాలు, శాంతి కోసం సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జోగి రమేశ్ మాట్లాడుతూ "ఉగ్రవాదాన్ని ఖండించాల్సిన సమయం ఇది. దేశ భద్రతకు అంతటి ప్రాధాన్యం ఉన్న ఈ తరుణంలో మనందరం ఏకతాటిపై నిలవాలి" అని అన్నారు. ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజల మద్దతుతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## జమ్ము కాశ్మీర్ ఉగ్రదాడిపై గాయత్రి స్కూల్ విద్యార్థుల సంతాపం

**- మానవత్వం, శాంతికై కృషి చేయాలని పిలుపు**

**- జనసేన నేత జామి అనిల్**




**పాలకొండ, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్ము కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన భారతీయ పౌరుల కుటుంబాలకు పాలకొండ నియోజకవర్గంలోని గాయత్రి స్కూల్ విద్యార్థులు సంతాపం తెలిపారు. తమ ప్రియమైనవారిని కోల్పోయిన వారి కోసం ప్రార్థనలు చేయడంతో పాటు గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో పాల్గొన్న జనసేన నాయకుడు జామి అనిల్ మాట్లాడుతూ, "ఇలాంటి హేయమైన ఘటనలు మానవాళిని కలిచివేస్తున్నాయి. మతాన్ని ఆధారంగా చేసుకొని హింసకు పాల్పడడం అనేది అత్యంత భయంకరమైన చర్య. మనం మతోన్మాదులుగా కాకుండా ప్రతి ఒక్కరిలో మానవత్వాన్ని నింపాలి. దేశంలో విశ్వశాంతి నెలకొనాలని మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలి," అని అన్నారు. విద్యార్థులు కొవ్వొత్తులతో మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పలువురు స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిపై జనసేన సంతాప కార్యక్రమాలు

**రాయలసీమలో పార్టీ జెండా అవనతం**



**మదనపల్లె, ఏప్రిల్ 23 (జనస్వరం) :** జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయక పౌరుల ప్రాణనష్టం నేపథ్యంలో జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం, పార్టీ కేంద్ర కార్యాలయం సూచన మేరకు మూడు రోజులపాటు సంతాప దినాలుగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ దారం అనిత ఆధ్వర్యంలో బుధవారం మదనపల్లెలో జనసేన పార్టీ జెండాను సగం వరకూ అవనతం చేశారు. అనంతరం ఉగ్రదాడిలో మృతి చెందిన వారిని స్మరించుకుంటూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సంతాప కార్యక్రమంలో జనసేన నాయకులు అశ్వత్ రాయల్, కుప్పాల శంకర, పూల ప్రసాద్, సుబ్బరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, దేశ భద్రతను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేసింది. ప్రజలంతా మానవత్వంతో ముందుకు సాగాలని, శాంతి, భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## విహారంలో విషాదం

**కశ్మీర్ ఉగ్రదాడిలో ఇద్దరు ఏపీ వాసుల దుర్మరణం**



**విశాఖపట్నం/కావలి రూరల్/నెల్లూరు (క్రైం), ఏప్రిల్ 23(జనస్వరం) :** కశ్మీర్ ఉగ్ర దాడిలో విశాఖపట్నానికి చెందిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగి చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. భార్య, స్నేహితులతో కలిసి విహారం కోసం కశ్మీర్ వెళ్లారని, ఊహించని విధంగా ఉగ్రవాదుల దాడిలో చనిపోవడం తమ కుటుంబంలో విషాదం నింపిందని ఆయన తోడల్లుడు కుమార్‌రాజా ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళానికి చెందిన జేఎస్ చంద్రమౌళి (68) ఎస్బీఐలో పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. తన స్నేహితులు అప్పన్న, శేషగిరి కుటుంబాలతో కలసి ఈ నెల 18న చంద్రమౌళి దంపతులు కశ్మీర్ యాత్రకు వెళ్లారు. కాగా, ఉగ్రదాడి జరిగిన స్థలంలో ఒక మృతదేహం చంద్రమౌళిదిగా అధికారులు గుర్తించారు. ఉగ్రవాదుల దాడిలో నెల్లూరు జిల్లా కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదనరావు(42) దుర్మరణం పాలయ్యారు. ఆయన ఐబీఎంలో, ఈయన భార్య ప్రసన్న కామాక్షి టీసీఎసలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పని చేస్తున్నారు. బెంగుళూరులో స్థిరపడ్డారు. పిల్లలకు సెలవులు కావడంతో గత ఆదివారం రాత్రి వీరి కుటుంబం కశ్మీరు విహార యాత్రకు వెళ్లింది. మంగళవారం మధ్యాహ్నం వరకు సరదాగా సాగిన తమ యాత్ర ఫొటోలను బంధువులకు షేర్ చేశారు. అంతలోనే పహల్గాంలో ఉగ్రమూకలు జరిపిన కాల్పుల్లో మధుసూదనరావు అక్కడికక్కడే మృతిచెందారు.

## చంచల్‌గూడ జైలుకు అఘోరీ

**హైదర్‌షాకోట్‌లోని కస్తూర్బా గాంధీ హోంకు అఘోరీ భార్య తరలింపు**



**శంకర్‌పల్లి, కంది, ఏప్రిల్ 23 (జనస్వరం) :** ఓ మహిళా సినీ నిర్మాతను మోసగించిన కేసులో అఘోరీని మోకిల పోలీసులు అరెస్టు చేశారు. భార్య శ్రీవర్షితో కలిసి అఘోరీ కారులో హరిద్వార్ వెళ్తుండగా పోలీసులు ఉత్తరప్రదేశ్‌లో అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అఘోరీని ఏసీపీ రమణగౌడ్ ఆధ్వర్యంలో రెండు గంటలపాటు విచారించాక చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం చేవెళ్ల కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరుచగా, న్యాయమూర్తి 14రోజుల రిమాండ్ విధించడంతో సంగారెడ్డి జిల్లా కంది సబ్‌జైలుకు తరలించారు. అంతకు ముందు అఘోరీని ఏ బ్యారక్‌లో ఉంచాలో తేల్చుకోలేక కంది జైలు అధికారులు తలలు పట్టుకున్నారు. మహిళా ఖైదీలు ఉండే బ్యారెక్‌లో ఉంచాలా.. లేక పురుష ఖైదీలు ఉండే బ్యారక్‌లో ఉంచాలా అనే విషయంపై తేల్చుకోలేక తిరిగి పోలీసులకు అప్పగించారు. దీంతో పోలీసులు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి లింగనిర్ధారణ పరీక్షలు చేయించారు. వైద్యుల పరీక్షల్లో అఘోరీ ట్రాన్స్‌జెండర్ అని తేలడంతో కోర్టు సూచన మేరకు చంచల్‌గూడ జైలుకు తరలించారు. అఘోరీ భార్య శ్రీవర్షి తల్లిదండ్రులతో వెళ్లేందుకు నిరాకరించడంతో ఆమెను హైదర్‌షాకోట్‌లో గల కస్తూర్బా గాంధీ హోంకు తరలించారు. అయితే తన భార్య శ్రీవర్షిని తనతోపాటే జైలులో ఉండాలని, విచారణలో పోలీసులకు సహకరిస్తామని అఘోరీ చెప్పడం గమనార్హం.